తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
ఆదివారం
10 ఆగస్టు 2025
పేజీలు : 08

# ఆదివాసీల అభివృద్ధికి నిరంతరం కృషి

- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టి ఎస్
- గిరిజనులు తమ సాంప్రదాయాలను కాపాడుకోవాలి
- ఆదివాసీలు ఉన్నత లక్ష్యం సాధించే దిశగా ముందుకు సాగాలి






**ములుగు ప్రతినిధి, ఆగష్టు 09(జనంసాక్షి) :** ఆదివాసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని, ఆదివాసీలు ఉన్నత లక్ష్యం సాధించే దిశగా ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు.

ప్రపంచ ఆదివాసి దినోత్సవము సందర్భంగా శనివారం ఐటిడిఏ ఏటూరునాగారం కార్యాలయ ఆవరణంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి శ్రీ కొమరం భీమ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ముందుగ ఆదివాసీ నాయకులు, ఐటీడీఏ అధికారులు కలిసి వై-జంక్షన్ దగ్గర ఉన్న కొమురం భీమ్ స్తూపానికి కొబ్బరికాయలు కొట్టి పూల దండలతో నివాళ్ళు అర్పించి గిరిజన సంప్రదాయ నృత్యాలతో ఐటీడీఏ కు చేరుకున్నారు.

అనంతరం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ కార్యాలయంలోని కొమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గిరిజన భవన్ లో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను కలెక్టర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా అదివాసులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆదివాసులు అంటేనే మానవత్వం అని, తాను చదువుకున్న సమయంలో ఆదివాసీ చట్టాలు గూర్చి పూర్తిగా తెలుసుకోవడం జరిగిందని అన్నారు. గిరిజనులు తమ సాంప్రదాయాలను కాపాడుకుంటూ గిరిజన చట్టాలపై అవగాహన కల్పించుకోవాలని సూచించారు. గిరిజనులు అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం మిగతా 6లో..



## నేడు ములుగు జిల్లాలో డిప్యూటీ సీఎం
# భట్టి విక్రమార్క పర్యటన

- ఆయనతోపాటు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసరి అనసూయ సీతక్క, వాకిటి శ్రీహరి పర్యటన
- సమ్మక్క సాగర్, దేవాదుల పంపు హౌస్ వద్ద ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించనున్న భట్టి
- ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ములుగు ప్రతినిధి, ఆగస్టు 09(జనం సాక్షి) :** ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం తుపాకుల గూడెం, సమ్మక్క సాగర్ బ్యారేజ్, దేవాదుల ప్రాజెక్టు సందర్శనకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రానున్నారు. ఈ నేపథ్యంలో శనివారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కన్నాయిగూడెం మండలం తుపాకుల గూడెం, సమ్మక్క సాగర్ బ్యారేజ్, దేవాదుల ప్రాజెక్టు ను సందర్శించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆదివారం ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం తుపాకుల గూడెం, సమ్మక్క సాగర్ బ్యారేజ్, దేవాదుల ప్రాజెక్టు ను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్ర మార్క, రాష్ట్ర నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు మరియు భవనల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పశుసంవర్ధక, డెయిరీ డెవలప్మెంట్, క్రీడలు యువజన సర్వీసులు మరియు మత్స్యశాఖ మంత్రి మిగతా 6లో..



# గల్ఫ్ కార్మికుల రాఖీ వేడుక

**కడెం, ఆగస్టు 9(జనం సాక్షి) :** భారత్ నుండి గల్ఫ్ దేశం అయినా లిబియా దేశంలోని కాలిక్ కంపెనీలో పనిచేస్తున్నటువంటి భారతీయులు శనివారం రోజున రాఖీ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఒకరికొకరు సోదర భావంతో రాఖీలు కట్టుకొని మిఠాయిలు తినిపించుకుని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారి వారి ఇంటి సభ్యులకు మరియు అక్క చెల్లెలకు ఫోన్ చేసి ఆనందంగా గడిపామంటూ మండలంలోని లింగాపూర్ కు చెందిన కసులసాగర్ పటేల్ తెలియజేశారు. ఆయనతోపాటు నిర్మల్ జిల్లాకు సంబంధించిన పలువురు ఉన్నారని అన్నారు.

## యూత్ కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవం జెండావిష్కరణ



**మహదేవపూర్ ఆగస్టు9 (జనంసాక్షి):** యూత్ కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా మహదేవ పూర్ మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పర్యవేయిన నగేష్జెండా ఎగరవేశారు. ఈ సంద ర్భంగా యూత్ అధ్యక్షులు నగేష్ మాట్లాడుతూ. ప్రజాస్వామ్యయాన్ని బలోపితం చే యాలని సంకల్పంతో యూత్ కాంగ్రెస్ అనేది కేవలం రాజకీయ వేదికనే కాదని దేశ సేవ కోసం యువతకి లభించిన గొప్ప అవకా మని ప్రజాస్వా మ్యాన్ని కాపాడుకుంటూ సామాజిక న్యాయం కోసం పోరాడు తూ అవినీతి అ న్యాయానికి వ్యతిరేకంగా నిలబడి దేశ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. అలాగే రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు. రాష్ట్ర టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు .ఆదేశాల మేరకు మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగిందని అన్నా రు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అక్బర్ ఖాన్. సింగిల్ విండో చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి. మాజీ చైర్మన్ వామన్ రావు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోత రామకృష్ణ. సీనియర్ నాయకులు. కటకం అశోక్ కోట సమ్మయ్య. గుడాల శ్రీనివాస్. లేతకాని రాజబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకు లు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా 65వ యూత్ కాంగ్రెస్

## ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**చిట్యాల ఆగస్టు 9(జనంసాక్షి):** రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం మండల కేంద్రంలో మం డల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లకొండ కుమార్ ఆధ్వర్యంలో 65వ యువజన కాంగ్రెస్ దినోత్స వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని సామాజిక హాస్పిటల్లో రోగులకు పం డ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొమ్మ కిరణ్ ,తీగల నాగరాజు, కట్కూరి సుమన్, రమణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బచ్పన్ స్కూల్లో ముందస్తు రాఖీ సంబరాలు



**నిర్మల్ రూరల్, ఆగస్టు 08,(జనంసాక్షి):** పట్టణ ంలోని బచ్పన్ ప్లే స్కూల్లో శుక్రవారం ముంద స్తుగా రాఖి పండుగ సంబురాలు ఘనంగా జరుపుకు న్నారు. ఈ కార్యక్ర మంలో భాగంగా పిల్లలకు అన్న చెల్లెలు అనుబంధం గురించి తెలపడం జరిగింది. అలాగే వాళ్ళు తయారుచేసిన రాఖీలు ఒకరికొ కరు కట్టుకొని అన్న చెల్లెల అనుబం ధాన్ని చాటుకున్నారు. నేను నీకు రక్ష, నీవు నాకు రక్ష మనమందరం దేశానికి రక్ష అంటూ రక్ష బంధన్ఈ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అయ్యాన గారి రచన కరస్పా ండెంట్ అయ్యన్న గారి శ్రీధర్, పోషకులు పాల్గొన్నారు.

## కౌట్ల బి గ్రామంలో ఆదివాసి దినోత్సవం



**సారంగాపూర్,ఆగస్టు9(జనంసాక్షి):** సారంగపూర్ మండలం కౌట్ల బి శాం తినగర్ గ్రామంలో గిరిజనులు కొమరం భీం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆదివాసి దినోత్సవం పురస్కరించుకొని ప్రతి ఒక్క రు వారి హక్కులను సంస్కృతిని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్య్ర కమంలో దాసరి గణేష్, మైండ్ల నరసయ్య, టి నారాయణ, రాథోడ్ సాదు సింగ్, బట్టు సాయన్న, కొలకొల నారాయణ, పలువురు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్లకై ఢిల్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే డా.మురళీ నాయక్

- శాలువకప్పి కృతజ్ఞతలు తెలిపిన బిసి సంఘం నేతలు



**మహబూబాబాద్ ప్రతినిధి, ఆగస్టు 09 (జనంసాక్షి):** బీసీ రిజర్వేషన్ల సాధనకై ఢిల్లీ నడిబొడ్డున గళం విప్పిన మానుకోట శాసనసభ్యుడు డాక్టర్ భూక్య మురళీ నాయక్ ను రాష్ట్ర బిసి సంక్షేమ సంఘంరాష్ట్ర నేత శంతన్ రామరాజు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మర్యాద పూర్వకంగా కలిసి బొకే ఇచ్చి శాలువ కప్పి మిఠా యిలు పంచారు.ఈ సందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ టీపీసీసీ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన బీసీ రిజర్వేషన్ ఉద్యమంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే డా,,మురళీ నాయక్ పోరాటం బిసిల పట్ల ఆయనకున్న చిత్తశుద్ధినిలి యజేస్తోందని వారు కొనియాడారు. దేశంలో ఎక్కడాలేని విధంగా బిసి కుల గణ ద్వారా 42శాతం రిజర్వేషన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి అభినం దనీయమని నియోజకవర్గంలో ఎంత పనివత్తిడి వున్నా బిసి నేతలు కార్యకర్త లతో కలిసి ఎమ్మెల్యే చేసిన పోరాటం పట్ల ఈప్రాంత బిసి సబ్బండ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయన్నారు, ఎమ్మెల్యే డా,,మురళి నాయక్ మాట్లాడు తూ. నాలుగు నెలలుగా రాష్ట్రపతి వద్ద బిసి బిల్లు పెండింగులో ఉండడం సిగ్గు చేటని ఈ విషయమై కాంగ్రెస్ నేతలకు రాష్ట్రపతి అపాయింట్మెంట్ కూడా ఇ వ్వకపోవడం రాజ్యాంగానికి గొడ్డలిపెట్టని బిసి సమాజాన్ని బీజేపీ ఇంకెంతో కాలం మోసం చేయజాలదని దేశ ఆర్థిక రంగానికి వెన్నెముకగా ఉన్న బిసిలు బిజెపి కుట్రలను గమనిస్తున్నారని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ వెం టే బిసి సమాజం ఉంటుందని వారు అన్నారు. బిసిలకు శత్రువులేవరో మిత్రు లెవరో మొన్నటి ఢిల్లీ ధర్నాతో దేశవ్యాప్తంగా బీసీలకు తెలిసిపోయిందని బీసీల ంతా చేయిచేయి కలిపి కదం తొక్కాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపుని చ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సల్వాది దిలీప్క మ్మగాని కృష్ణమూర్తి తెలంగాణ ఉద్యమకారుని చంద్రలేఖ పాల్గొన్నారు.

## ఘనంగా పద్మశాలీల జంధ్యాధారణ వేడుకలు



**పరకాల, ఆగస్టు 9 (జనంసాక్షి):** శ్రావణమాసం పురస్కరించుకొని జంధ్యాల (రాఖి) పౌర్ణమి సందర్భంగా శనివారం రోజున పద్మశాలీలు సామూహిక జంధ్యాధారణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పరకాల పట్టణంలోని కుంకుమేశ్వరాల యం లో పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పద్మశాలీలు పట్టు వస్త్రాలతో తరలి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సామూహికంగా జంధ్యాలను అలంక రించారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ పోపా అధ్యక్షులు డాక్టర్ పోతాని రాజే శ్వర ప్రసాద్, పద్మశాలిసంఘం అధ్యక్షుడు బాసాని దయాకర్, నాయకులు దుంపే టి నాగరాజు, దార్న వేణుగోపాల్, అడికేల శ్రీనివాస్, పల్నాటి సతీష్ పాల్గొన్నారు.

# ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



**చిట్యాల ఆగస్టు9 (జనంసాక్షి):** రాఖీ పౌర్ణమి సందర్భంగా శనివారం మండలంలో సనాతన ధర్మానికి భారతీయ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాగా స్థానిక పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహి స్తున్న మహిళా పోలీసులు తమ తోటి పోలీస్ సిబ్బందికి రాఖీలు కట్టి స్వీట్స్ తినిపి ంచారు. అనంతరం ఎస్సై జి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ తనతో పాటు 24 గంటలు డ్యూటీలో ఉంటున్న తన సిబ్బంది అందరూ ప్రజల పట్ల సోదర భావంతో ఉంటూ వారి రక్షణలో ఎల్లప్పుడూ ముందుండాలని ఆశించారు.రాఖీ పండుగ సంద ర్భంగా అన్నా ,చెల్లెలు జీవితమంతా సుఖ సంతోషాలతో ఆత్మీయత బంధం కడవరకు ఇలాగే కొనసాగాలని కోరుకుంటారు. రాఖీకి ఉన్న పవిత్రత శ్రావణ పౌర్ణ మి రోజు అక్కాచెల్లెళ్ళు, సోదరులకు కట్టే రాఖీ ద్వారా తమ తమ అన్న తమ్ముళుతల పెట్టే ప్రతి కార్యక్రమం విజయవంతం కావాలని, వారికి సకల శుభాలు చేకూరాలని కోరుకునే కోరికలకు సంకేతం. దానికి పత్యుపకారంగా తమ ప్రాణాన్ని త్యాగం చేసి అయినా, అక్కాచెల్లెల మర్యాదలు కాపాడుతానని అన్న, తమ్ముళ్ల ప్రమాణం కు నిదర్శనం అని ఎస్సై జి శ్రావణ్ కుమార్ కొనియాడారు.

## రైతు భీమాకు దరఖాస్తులు చేసుకోవాలి

- మండల వ్యవసాయ అధికారి ఎండీ అబ్దుల్ మాలిక్



**గూడూరు,ఆగస్టు09(జనంసాక్షి):** గూడూరు మండలం లో ఉన్న రైతుల ందరు రైతు భీమా కోసం దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎండీ అబ్దుల్ మాలిక్ అన్నారు.ఈసందర్భంగా అయన మాట్లాడు తూ భూభారతి పోర్టల్ ద్వారా కొత్తగా పట్టా పాస్ బుక్ వచ్చినవారు జూన్ 5,వరకు రెవెన్యూ పట్టా ,ఆర్ ఓఎఫ్ఆర్ పట్టా కానీ వచ్చిన వాళ్ళు మాత్రమే రైతు బీమా కోసం దరఖాస్తు చేసు కోవాల ని సూచించారు.ఇంతకుముందు దరఖాస్తు చేసు కున్న మళ్లీ దరఖా స్తు చేసుకోవాల్సిన అవసరం లేదని,రైతు బీమాలో నామిని పేరు,ఫోన్ నెంబర్ మార్పు చేసుకోవడానికి కూడ అవకాశం ఆగస్టు 12 వరకు మాత్రమే అవకాశం ఉందని అన్నారు. 18 నుంచి 59 సం వత్సరాల వయస్సు మాత్రమే అర్హులు అని ఆగస్టు 1966 నుం డి ఆగ స్టు 2007 వరకు మాత్రమే.కావలసిన ధృవ పత్రాలు అప్లికేషన్ ఫారం ,రైతు పట్టా పాస్ బుక్,రైతు ఆధార్ కార్డు నామిని ఆధార్కార్డ్, జత చేసిమీ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని అన్నారు.

## అన్నా చెల్లెళ్ల ఆత్మీయ అనుబంధానికి ప్రతీక "రక్షాబంధన్"



**పాలకుర్తి, ఆగస్టు 09 (జనంసాక్షి):** అన్నాచెల్లెళ్ల అనురాగానికి, అక్క తమ్ముళ్ల ఆత్మీయతకు ప్రతీక అయిన రక్షాబంధన్ వేడుకలను శనివారం మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఇంటింటిలో గడపగడపలో తమ తోబుట్టువుల మధ్య రక్షాబంధన్ వేడుకలను అత్య ంత ప్రేమానురాగాల మధ్య ఘనంగా జరుపుకున్నారు, అనురాగం, అనుబంధం ఆత్మవిశ్వాసం, సమపాళ్లలో కలిపేదే రక్తసంబంధం, సోద రీ సోదరుల మధ్య రక్త సంబంధాన్ని గుర్తు చేసే రాఖీ పండుగ సందర్భ ంగా సోదరీమణులు తమ సోదరులకు స్వీట్లు తినిపించి, రాఖీలు కట్టి, నాకు నువ్వు రక్ష నీకు నేను రక్ష అంటూ ఆడపడుచుల ఆశీర్వాదాన్ని తీసుకున్నారు.

అక్క చెల్లెలు తమ అన్నదమ్ములకు రాఖీలు కట్టి, జీవితంలో వారు ఎల్లవేళలా ఉన్నత స్థాయికి చేరుకోవాలని, తమకు రక్షణగా అండగా ఉండాలని ఆకాంక్షించి ఆశీర్వదించారు, అక్క చెల్లెల్లు అన్నద మ్ములు అనుబంధానికి ప్రతికగా రక్షాబంధన్ వేడుకలను సోదరీ సోదరీ మణులు అత్యంత ప్రేమానురాగాల మధ్య కుటుంబ సభ్యులతో కలిసి కన్నుల పండుగగా జరుపుకున్నారు.

# ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

- **నిర్మల్‌లో ఆదివాసి మ్యూజియం ఏర్పాటు చేయాలి**



**నిర్మల్ బ్యూరో, ఆగస్టు09,(జనంసాక్షి):** ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్మల్ పట్టణంలో ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రపంచ ఆదివాసీల హక్కులను కాపాడాలని, వారి సంస్కృతి, సంప్రదాయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమం నిర్వహించారు.టీఎన్జీవో భవనం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ అంబేద్కర్ విగ్రహం మీదుగా కొమురం భీమ్, రాంజీ గోండు విగ్రహాల వరకు సాగింది. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు విగ్రహాలకు పాలాభిషేకం చేసి జెండాలను ఆవిష్కరించారు. అనంతరం టీఎన్జీవో భవనంలో జరిగిన సభలో నాయకులు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ మంద మల్లేష్ , తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట గారి భూమయ్య మాట్లాడుతూ ఆదివాసీల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఆదివాసీ మ్యూజియం ఏర్పాటు చేయాలని, ఆదివాసీ విద్యార్థుల కోసం ప్రత్యేక కోచింగ్ సెంటర్ ప్రారంభించాలని కోరారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఇచ్చిన కోడిగుండం పట్టాలపై సాగు చేసుకునే విధంగా ఆదివాసీలకు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, మారుమూల గూడేలకు రోడ్డు విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని, ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు శంభు, నైత భీమ్రావు, తోడుసం గోవర్ధన్, సుంచు శ్రీనివాస్, సాకి లక్ష్మణ్, సూరపు సాయన్న, నాయక పోడు సంఘం అధ్యక్షులు శంకర్, ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రవి, కార్యదర్శి సతీష్, ఎల్లయ్య, పోతు రాజ్ శ్రీనివాస్, భీమేష్ ,ఇతర ఆదివాసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మల్హర్‌లో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

- **శుభాకాంక్షలు తెలిపిన ఫాక్స్ ఛైర్మన్ ఇప్ప మొండయ్య**



**మల్హర్, ఆగస్టు 09(జనంసాక్షి):** మండల వ్యాప్తంగా రాఖీ పౌర్ణమి రక్షా బంధన్ వేడుకలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. అక్కాచెల్లెళ్లు తమ సోదరులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రమైన తాడిచర్లలో రాఖీ కొనుగోళ్లకు వచ్చిన మహిళలతో ఉదయం నుంచే హనుమాన్ సెంటర్‌లోని దుకాణాల్లో మహిళలతో సందడి నెలకొంది. పండుగ నేపథ్యంలో మంథని ఆర్టీసీ అధికారులు తాడిచర్ల మీదుగా మల్లారం, పెద్దతూండ్ల గ్రామాలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయకపోవ డంతో మహిళలు తమ సోదరులకు రాఖీలు కట్టేందుకు మంథని, గోదావరిఖని, పెద్ద పల్లి, మంచిర్యాల, కరీంనగర్ తదతర పట్టణాలకు వెళ్లేందుకు నానా ఇబ్బందులు ఎదు ర్కొన్నారు. ఉదయం 6 గంటల నుంచే ఇళ్లలో పండుగ వాతావరణం నెలకొంది. అన్న దమ్ములకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. తాడిచర్ల ఫాక్స్ ఛైర్మన్ ఇప్ప మొండ య్య మండల ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలుపుతూ అనుబంధాలకు, ఆత్మీయ తకు ఆత్మవిశ్వాసం.. అన్నీ సమపాళ్లలో కలిసిన బంధమే ఆత్మీయ బందమని ఎల్లలు లేని ప్రేమకు, వెలకట్టలేని విలువలకు ఇది ఓ చిహ్నమని కష్ట సుఖాల్లో తోబుట్టువు లందరు కలిసిమెలిసి ఉండాలని ఆకాంక్షించారు.

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



**నల్లబెల్లి, ఆగస్టు 09 (జనంసాక్షి):** అన్నా చెల్లెలి అనుబంధానికి ప్రతీకగా జరుపు కునే రక్షాబంధన్ పండుగను మండలం లోని అన్ని గ్రామాలలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. అన్నలకు చెల్లెలు, తమ్ముళ్లకు అక్కలు రాఖీలు కట్టి అనుబంధాన్ని చాటుకున్నారు. ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుని అనురాగాన్ని పంచుకున్నారు. ఆడపడుచుల నుండి అన్నదమ్ములు దీవెనలు అందుకున్నారు.

## ఘనంగా ఆదివాసి దినోత్సవ వేడుకలు



**మల్హర్, ఆగస్టు 09(జనంసాక్షి):** ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని కొయ్యూరులో శనివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొయ్యూరు ప్రదాన రహదారిపై ఆదివాసీ గిరిజనులు ఆట పాటలతో భారీ ర్యాలీ తీస్తు నృత్యాలు, కోలాటాలతో వేడుకలు నిర్వహించి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆదివాసీ గిరిజన నాయకులు మాట్లాడుతూ గిరిజన ఆదివాసీలు హక్కుల కోసం పోరాటం చేస్తే ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని స్వాతంత్ర్య ఏర్పడి 78 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ కూడా ఆదివాసీ గిరిజనులు బ్రతుకులు మారలేదని అన్నారు. ఆదివాసీ వ్యతిరేక విధానాలను పాలకులు విడనాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి సభ్యులు గోనె శ్రీనివాసరావు పాల్గొనగ ఆదివాసీ తుడుం దెబ్బ జిల్లా నాయకులు గుంటి రమేష్, ఎల్.హెచ్.పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర సమ్మయ్య నాయక్ తో పాటు బిఆర్ఎస్ నాయకులు అయూబ్ ఖాన్, కలిమోద్దీన్, ఆదివాసీ తుడుం దెబ్బ జిల్లా, మండల నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## ఎమ్మెల్సీ కవితతో రాఖీ కట్టించుకున్న అమ్మ అశోక్



**శాయంపేట, ఆగస్టు 9 (జనంసాక్షి):** తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, నిజామాబాద్ ఎమ్మెల్సీ ఆత్మీయ సోదరి కల్వకుంట్ల కవితక్కని వారి నివాసం బంజారాహిల్స్‌లో రాఖీ పౌర్ణమి సందర్భంగా వారి ఆహ్వా నం మేరకు తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకుడు అమ్మ అశోక్ వెళ్ళగా రాఖీ కట్టి నిండు మనసుతో ఆశీర్వదించడం జరిగిందని అమ్మ అశోక్ తెలిపారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసుల దినోత్సవం

- **ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్ ముక్క లక్ష్మన్ రావు**
- **ఎండీ ఖాదర్ హుస్సేన్**
- **జనార్దన్**



**గూడూరు,ఆగస్టు09(జనంసాక్షి):** ఆదివాసీ మానవుడే అడవిలో పుట్టి,పెరిగి,ఆఖరికి అడవిలో అంతమయ్యేవాడే ఆదివాసులు అని మాజీ సర్పంచ్ ముక్క లక్ష్మన్ రావు,ఖాదర్ హుస్సేన్,జనార్దన్ అన్నారు.ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం బొద్దుగొండ గ్రామంలో శనివారం ఆదివాసీ ప్రపంచ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్ ముక్క లక్ష్మన్ రావు, ఎండీ ఖాదర్ హుస్సేన్,జనార్దన్,హాజరైనారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసులకు ప్రత్యేక ఆచారాలు, సంప్రదాయాలు, బాషా, వేషాధారణ,ఆహారం,ఆకారం,ఇన్ని ప్రత్యేకతలు కలిగిన వ్యక్తి ఆదివాసులే అన్నారు.

అదేవిదంగా ఏజెన్సీ ఉద్యోగాల చట్టంపై తక్షణమే ప్రత్యేక అసెంబ్లీ నిర్వహించి,మంత్రిమండలితో సమావేశమై,గవర్నర్ ఆమోదిత పొందించి,కేంద్ర ప్రభుత్వానికి పంపించి కేంద్రంలో తెలంగాణ ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యోగాల చట్టం అయ్యేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. ఏజెన్సీలో ఆదివాసులకు హక్కు పత్రాలు ఉన్నప్పటికీ సైతం ఆదివాసీ లను ఇబ్బందులకు గురి పెడుతూ దాడులు చేస్తున్నారాని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ అధ్యక్షులు బండ కృష్ణ,దొర పటేల్ పొట్టయ్య,సుధాకర్, వీరాస్వామి,బద్రి,నవీన్, భూపాల్, రమేష్, మహేష్, విజయ్,రాజు,తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ల సాధనకు బీసీ సంఘాలు ఐక్యంగా పోరాడాలి



**నిర్మల్ బ్యూరో, ఆగస్టు09,(జనంసాక్షి):** రాష్ట్రంలోని జాతీయ, రాష్ట్ర బీసీ సంఘాలు ఏకతాటి మీదికి రావాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం కన్వీనర్ కోడూరి చంద్రయ్య అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఏర్పా టు చేస్తామని రాహుల్ గాంధీ ప్రకటించారన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తమ శక్తి సామర్థ్యాలను ఉపయోగించి తమ వంతు ప్రయత్నం చేయడం జరిగిందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం పరంగా తెలంగాణ రాష్ట్ర ప్రతినిధులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్ 42 శాతం రిజర్వేషన్ బిల్లుల నుంచి ముస్లింలకు 10 శాతం తొలగిస్తే మేము బీసీ రిజర్వేషన్లను అమలు చేయడానికి శక్తిసామర్థ్యాలను ఉపయోగించి నెరవేరుస్తా మని అంటున్నారన్నారు. ఈ నిర్ణయం పై బీసీ సంఘాలు పరిశీలించి, వెంటనే స్పందించి ,రిజర్వేషన్ల సాధన కొరకు కార్యచరణ రూపొందించాలని కోరారు.

## రాఖీ పండుగ రోజునే వృక్షాబంధన్ పండుగ



**సారంగాపూర్,ఆగస్టు9 (జనంసాక్షి) :** సారంగాపూర్ మండలంలో అటవీ అధికారులు రాఖీ పండుగ రోజున వినూత్నంగా వృక్షాబంధన్ పండుగ జరుపుకోవాలని డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ నజీర్ ఖాన్ అన్నారు. మండలంలో అడెల్లి ఆలయ పరిధిలోని నందనవనంలో విద్యార్థులతో కలిసి వృక్షాలకు రాఖీ కట్టించారు. "ప్రకృతితో అనుబంధం వృక్షంతో ప్రేమానుబంధం"కొటేషన్తో విద్యార్థులకు వృక్షాలు వాటి ఉపయోగాలను తెలిపారు. జీవన మనుగడకు ప్రధానమైనవి వృక్షాలు అని అవి లేకపోతే ఆక్సిజన్ లేక ప్రపంచంలో ప్రాణులే లేవని తెలిపారు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాది, ఎఫ్‌బిఓలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 09 (జనంసాక్షి) :** డివిజన్ కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో రక్షా బంధన్ వేడుకలు ఘనంగా నిర్వ హించు కున్నారు. అన్న చెల్లెలు అక్క తమ్ముళ్లు అనుబంధాన్ని చాటేదే రాఖీ పండుగకు ప్రత్యేకమైనది. జీవితంలో అత్యంత ప్రత్యేకమైన సంబంధాలలో సోదరుడు, సోదరి మధ్య రక్షా బంధం ఒకటి. తండ్రిలా బాధ్యతలు వారి భుజాలపైన వేసు కొని మోసేది అన్న తమ్ము ళ్లు,తల్లిలా ప్రేమ ఆప్యాయ తలు చూపించేది అక్కా చెల్లెలు. అన్నా తమ్ములకు అక్కా చెల్లెళ్ళు రాఖీలు కట్టి ఐక్యతను చాటి చెప్పి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## చిల్పూర్ దేవస్థానంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 09 (జనంసాక్షి) :** చిల్పూర్ మండలంలోని:చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం శ్రావణ మాసం, శ్రవణా నక్షత్రము సుదర్శన హెూమము, మాస, వార కళ్యాణము రాఖీ పౌర్ణమి పురస్కరించు కొని శ్రీ స్వామివారిమాస,వారకల్యాణము వేదమంత్రోచరణలతో అర్చకులు వైభవంగా నిర్వహించారు.రాఖీ పండుగ కావడంతో వివిధ గ్రామాల నుండి పట్టణాల నుండి భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ధర్మకర్త మండలిసభ్యులు గణగోని రమేష్,రత్నాకర్ రెడ్డి,వేముల వెంకటేశ్వర్లు,గోలి రాశేఖర్,ఆలయ కార్యనిర్వహణా ధికారి బి లక్ష్మీప్రసన్న, సూపరిండెంట్ వెంకటయ్య, జూనియర్ అసిస్టెంట్ కే మోహన్, ప్రధాన అర్చకుడు బి.రవీందర్ శర్మ,అర్చకులు సౌమిత్రి రంగా చార్యులు, కృష్ణమాచార్యులు రికార్డుఅసిస్టెంట్ వీరన్న, ఆలయ సిబ్బంది విశాల్, రాజశేఖర్, మహేష్, కృష్ణ,అన్నప్రసాద దాతలు తంగాలపల్లి రామస్వామి, లక్ష్మి, గంధం వేణుగోపాల్, నాగస్రవంతి, శ్రీకాంత్ తనుజ, ఆలయ సిబ్బంది,వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

- యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బొల్లికొండ మధు



**గూడూరు,ఆగస్టు09(జనంసాక్షి):** యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలోని ఏపూరు సుభాష్ రెడ్డి ఇంటి వద్ద మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లి కొండ మధు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, ఘనంగా సంబరాలు చేసుకున్నారు .ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టె వెంకన్న, జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి,మార్కెట్ వైస్ చైర్మెన్ నరేష్ రెడ్డి,జిల్లా యూత్ ఉపాధ్యక్షులు చంటి స్వామి,జిల్లా నాయకులు బుడిగె సతీష్,జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎండీ రసూల్,పట్టణ అధ్యక్షులు రాసమల్ల యాకయ్య,యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాలు నాయక్,మండల ఎస్సి సెల్ అధ్యక్షులు ము త్యం లక్ష్మీనారాయణ,మండల సీనియర్ నాయకులు పూజారి శంకర్, అర్రెం వీరస్వామి, పట్టణ యూత్ అధ్యక్షులు వల్లెపు నాగరాజు, కృష్ణ,సునీల్, పాల్గొన్నారు.

## ఏకల్ పాఠశాలలో రక్షాబంధన్



**నెరడిగొండ ఆగస్టు9(జనంసాక్షి):** ఏకల్ అభియాన్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు శనివారం రోజున మండలంలోని రోల్ మామడ గ్రామంలోని ఏకల్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.నేను నీకు రక్ష –నీవు నాకు రక్ష నువ్వు.. మనమిద్దరం దేశానికి రక్ష అంటూ ఏకల్ పాఠశాలలో రక్షాబంధన్ సందర్భంగా ఎకోపాధ్యాయురాలు జిల్లా ప్రముఖ్ కి విద్యార్థిని విద్యార్థులకు రాఖీ కట్టి మీరు మాకు రక్ష..మీకు మేము రక్ష.. మనం దేశానికి రక్ష అంటూ రాఖీలు కట్టి స్వీట్స్ పంచి రక్షాబంధన్ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంచల్ కార్యాలయ ప్రముఖ్ ఉడుగుల అభిలాష్ మాతాజీ శశికళ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



**సారంగాపూర్,ఆగస్టు9(జనంసాక్షి):** రాఖీ పండగ సందర్భంగా కురానపేటకు చెందిన శోభక్క తెలంగాణ ఏక్తా సంగం అధ్యక్షులు షేక్ ముజాహిద్కి రాఖీ కట్టి ఎప్పుడు అందరికీ సహాయ సహకారాలు అందించాలని ఎవరికైనా ఏ ఆపద ఉన్న ఆదుకోవాలని మంచి మనసున్న మనిషికి అక్కగా నేను గర్విస్తున్నాను అని శోభక్క తెలిపారు. షేక్ ముజాహిద్ మాట్లాడుతూ.. హిందూ సంస్కృతి ప్రకారం అన్న చెల్లెలా అనుబంధం ఎప్పుడు ఇలానే ఉండాలని రాఖీ యొక్క మహత్యాన్ని పెద్దలు యువకులు తెలుసుకోవాలని రాఖీ కట్టిన చెల్లెలకు అక్కలకు ఎప్పుడు అండగా ప్రతి తమ్ముడు అన్న ఉండాలని అల్లా తో ప్రార్థిస్తున్నాను అని తెలిపారు. మరియు శోభక్కకు నిర్మల్ అక్క అన్నలకు రాఖీ పండుగ కృతజ్ఞతలు తెలిపారు.

# మండలంలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

- సహజ వనరుల పైన సర్వ హక్కులు మాకే
- హక్కుల అమలు కోసం దిక్కులు పిక్కటిల్లెలా నినాదాలు
- జై ఆదివాసీ నినాదాలతో హోరేత్తిన్నారు




**నూగూర్ వెంకటాపురం ఆగస్టు 09(జనంసాక్షి):-** శరవేగంగా అంతరించి పోతున్న మూల వాసుల పట్ల ఐక్య రాజ్య సమితి ఆందోళన చెందిదని ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు తెలిపారు. ఆదివాసీ జాక్ ఆధ్వర్యంలో వెంకటాపురం మండల కేంద్రంలో బోడెబోయిన జయరాం అధ్యక్షతన ఆగష్టు -9 ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఘనంగా జరిగింది. ముందుగా ఆదివాసీ నాయకులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు కొబ్బరి కాయలు కొట్టినారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్యం రమేష్, ఎస్సై కొప్పుల తిరుపతి రావు ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఆదివాసీ జెండా ఆవిష్కరణ చేశారు. కొమరం భీమ్ దాదకు పూలమాలలు వేశారు. అనంతరం సిఐ ముత్యం రమేష్ ఆదివాసీలకు అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రకృతి ఆరాధకులు అని కొనియాడారు. ఆదివాసీ నాయకులు ఉయిక శంకర్, కొర్స నర్సింహా మూర్తి, వాసం నాగరాజు, పూనెం రాంచదర్, సిద్దబోయిన సర్వేశ్వర్ రావు, పూనెం ప్రతాప్, పూనెం సాయి, చింత సమ్మయ్య, చింత సర్వేష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల పైన దమనకాండ కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. ఆపరేషన్ కగార్ పెట్టి ఆదివాసీల పైన మారణకాండ కొనసాగిస్తున్నారని ఆదివాసీ సంఘాల నాయకులు అన్నారు. ఆదివాసీలు తరాలుగా కాపాడిన సహజ సంపదను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోళ్లగొడుతున్నాయని ఆదివాసీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సహజ సంపద పైన సర్వ హక్కులు ఆదివాసీలకే ఉన్నాయని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెసా గ్రామ సభలను నిర్వీర్యం చేస్తున్నాయని తెలిపారు. ఇప్పటికే 20230 గనుల్లో నుండి సహజ వనరులను తోడేస్తున్నారని అన్నారు. 70 శాతం బొగ్గు ఐదో షెడ్యూల్ ప్రాంతం నుండి వెళ్తుతోందని అన్నారు. ఆపరేషన్ కగార్ కాదని ఆపరేషన్ ఆదివాసీలు అని నాయకులు అన్నారు. ఐదో షెడ్యూల్ ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశాన్ని ఆర్థికంగా ఆదుకునేది ఆదివాసీ సంపదే అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మూల వాసుల పైన ముప్పేట దాడులు చేస్తున్నా న్యాయస్థానాలు, మేధావులు మౌనం వహిస్తున్నా రని విమర్శించారు. ఆదిమ తెగల్లో నీక్షరాస్యత, నిరుద్యోగం శరవేగంగా పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. జిఓనె.3 తక్షణమే పునరుద్దరిం చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివాసీ చట్టాలు అమలుకు నోచుకోవడం లేదనారు. పాలకులు ఆదివాసీలను ఓటు వేసే యంత్రాలూగానే చూస్తు న్నారని అన్నారు. కొమరం భీమ్ విగ్రహం నుండి ప్రధాన రహదారి పైన భారీ ప్రదర్శన చేశారు. స్వయం పాలన ప్రకటించాలని నినాదాలు చేశారు. సాంప్ర దాయ కొమ్ము నృత్యాల తో ప్రదర్శన చేశారు. వలస గిరిజనేతరులు ఏజెన్సీ వదిలి పోవాలని నినాదాలు చేశారు. రెండు గంటల పాటు ప్రధాన రహదారి పైన వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. నాయకులు పూనెం ప్రతాప్, పర్శిక సతీష్, సోమరాజు, రేగా గణేష్, తురస చంటి, యాసం రాజు, ఉపాధ్యా యులు పాయం నాగేశ్వరావు, ఎట్టి బాబురావు, బుజంగా రావు, పసుల సూర్య నారాయణ, అంగన్వాడీ ఉద్యోగులు వేలాది మంది ఆదివాసీలు పాల్గొన్నారు.

## ఆత్మీయ అనుబంధానికి ప్రతిక రక్షాబంధన్



**రామకృష్ణాపూర్, ఆగస్ట్ 09 (జనంసాక్షి):** సోదరి సోదర భావానికి, ఆత్మీయ అనుబంధానికి ప్రతిక అయిన రక్షాబంధన్ వేడుకలు పట్టణంలో ప్రేమానురాగాల నడుమ సందడిగా జరిగింది. సుదీర్ఘ దూరప్రాంతాల నుండి అక్కచెల్లెళ్ళు తమ సోదరులకు రాఖీ కట్టడానికి పట్టణానికి విచ్చేశారు. అక్క తమ్ముళ్లకు, చెల్లి అన్నలకు రాఖీలు కట్టి తమ రక్త సంబంధ ప్రేమను చాటుకున్నారు. అన్న, తమ్ముళ్లు తమ సోదరీమణులకు నగదు రూపేణ, చీరెలను కట్న కానుకలుగా అందజేశారు. తోబుట్టువుల రాకలతో పట్టణమంతా సందడిగా మారింది. పట్టణంలో వెలిసిన రాఖీ స్టాళ్లు , స్వీట్ హౌస్‌లు మహిళలతో కిటకిటలా డాయి. పట్టణ పురప్రముఖులు ప్రజలకు రాఖీ పండగ శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా జంధ్యాల పౌర్ణమి వేడుకలు



**పాలకుర్తి, ఆగస్టు 09(జనంసాక్షి):** మండల కేంద్రంలో జంజిరాల పౌర్ణమిని పురస్కరించుకొని పద్మశాలీలు భక్త మార్కెండయ మహర్షికి శనివారం మేళతాలలతో కుల పెద్దమనుషులు పెనుగొం డ రమేష్, చిలుకమారి ఉప్పలయ్యలు పట్టు వస్త్రాలతో రాజీవ్ చౌరస్తా నుంచి గుడివాడ చౌరస్తా లోని పంచగుళ్లకు వరకు ర్యాలీ నిర్వహించారు. ఆలయ అర్చకుడు గంగు రఘుశర్మ ఆధ్వర్యంలో భక్త మార్కొండయ్య కు పంచామృతాభిషేకం. గణపతి హోమం, యజ్ఞోపవిత ధారణ జరిపారు.

ఆనంతరం పద్మశాలీలు జంజిరాలను యజ్ఞోపవితాధారణ చేసి గాయత్రి మంత్రంషోడశ ఉపచార పూజతో అత్యంత భక్తి శ్రద్ధలతో జంజీ రాలను ధరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలీల విద్యార్థి సంఘం నాయ కుడు మేడారపు సుధాకర్, చిలుకమారి వెంకటేశ్వర్లు, గజ్జెల్లి వెంకన్న, కూరపా టి సుదర్శన్, వరప్రసాద్, చిదురాల మార్కెండయ్య, కాటబత్తిని సోమేశ్వర్, వల్లాల గౌరయ్య తదితరులు ఉన్నారు.

## ప్రజా పాలనలో అడవి బిడ్డల సంక్షేమం భేష్

- ఆడే గజేందర్



**నేరడిగొండ ఆగస్టు9(జనంసాక్షి):** ఆదివాసుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు.శనివారం రోజున మండల కేంద్రంలో రాజ్ గోండ్ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ పాల్గొన్నారు.ఆయన కొమరం భీం చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించి,ఆయన ఆశయాలు కొనసాగిద్దాం అని నినాదాలు చేశారు. ఆడే గజేందర్ మాట్లాడుతూ మానవ మనుగడకుదారులు చూపిన మూల వాసులు "ఆదివాసీలు" అడవి తల్లికి తోడుండే అసలైన భూమి పుత్రులు గిరిజనులన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వస్తూనే గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి ఆరంభమైందన్నారు, జిల్లాల్లోని ఆదివాసీల జీవితాల్లో వెలుగులు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుక్షణం కృషి చేస్తోందన్నా రు.గతంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రభుత్వం ముందుకు వెళ్తున్నదని ఏ అవసరం ఉన్న ఎల్లపుడు అందుబాటులో ఉంటానని, ఏ సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే,దాని పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాజ్ గోండ్ సేవ సమితి గౌరవ అధ్యక్షుడు ఆత్రం సోనే రావు, అధ్యక్షుడు ఆత్రం నాగేష్,ఉప అధ్యక్షు డు గోడం అమృత్ ప్రధాన కార్యదర్శి జగన్ ప్రకాష్ సంయుక్త కార్యదర్శి దుర్వ లాలూరాం ప్రచార కార్యదర్శి పెందుర్ మారుతి సంస్కృత కార్యదర్శి అర్క యాదవ్ రావు పటేల్ కోశాధికారి మండడి గంగారాం సలహాదారులు భీంరావు పటేల్ పెందుర్ నర్సయ్య పెండుర్ యండి సద్దాం మౌలానా, పాల్గొన్నారు.

## విద్యుదాగాదంతో వ్యక్తికి తీవ్ర గాయాలు



**తొర్రూరు ఆగస్టు 9 (జనంసాక్షి):** తొర్రూరు పట్టణ కేంద్రంలోని అమ్మాపురం రోడ్ రాజేందర్ రెడ్డి హాస్పిటల్ పక్కన ఓ కార్యాక్రమానికి శనివారం రోజున మంగళపెల్లి పెంటయ్య (వయసు 60 సంవత్సరాలు) టెంట్ వేస్తూ ఉండగా అనుకోకుండ 11 కెవి వైర్లు తాకి విద్యుత్ షాక్ కి గురై తీవ్ర గాయల పాలు అవడంతో 108 సిబ్బంది ప్రధమ చికిత్స చేసి తదనంతరం వరంగల్ ఎంజీఎం కు తరలించడం జరిగింది.

# ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం

- **తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ఈసం సుధాకర్**

**గూడూరు,ఆగస్టు09(జనంసాక్షి):** ఆదివాసులకి రాజ్యాంగం కల్పించినటువంటి హక్కులు చట్టాలపై చర్చించుకుని రాజ్యాంగపు హక్కులను సాధించుకునే దిశ వైపు ప్రభుత్వాలు పనిచేయాలని తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ఈసం సుధాకర్ అన్నారు.శనివారం గూడూరు మండల కేంద్రంలో ఆదివాసుల ప్రపంచ దినోత్స వం సందర్భంగా కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి,ఘనంగా ప్రపం చ ఆదివాసుల దినోత్సవం జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ఈసం సుధాకర్ హాజరై మాట్లాడుతూ 1994 సంవత్సరంలో ప్రపంచ 103 దేశాలు సమావేశమై ప్రపంచవ్యాప్తంగా ఉన్నటు వంటి ఆదివాసుల కోసం ప్రత్యేక దినం ఉండాలని గుర్తించి,ఆగస్టు 9న, ప్రపంచ ఆదివాసి దినోత్సవంగా ప్రకటించడం జరిగిందని,ఆదివాసీలకి రాజ్యాంగం కల్పించినటువంటి హక్కులు చట్టాలపై చర్చించుకుని,రాజ్యాంగపు హక్కులను సాధించుకునే దిశవైపు వారి ప్రభుత్వాలు పనిచేయాలని,అభివృద్ధికి,సంస్కృతి, సాంప్రదాయాలు,కాపాడే విధంగా వారికి రావాల్సిన హక్కులు కల్పించే విధంగా ప్రభుత్వ అధికారులు కృషి చేయాలని అన్నారు.ప్రత్యేకంగా ఆదివాసుల కోసం ప్రపంచ దేశాలు సైతం ఆలోచించి వారి మనుగడ కోసం ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం చాలా సంతోషకరమైనటువంటి దినమని,ఈ ప్రపంచ ఆదివాసి దినోత్సవంతో హక్కులు చట్టలు అమలయ్యే విధంగా ప్రపంచ దేశాలు స్పందిం చాలని,ఎక్కడ ఆదివాసి సమాజానికి అన్యాయం జరిగిన ఐక్యరాజ్యసమితి సైతం స్పందించాలని అయన అన్నారు.అటవీ హక్కుల చట్టాన్ని గౌరవించని ఫారెస్ట్ అధికారులు ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో 1/70 పిసా అటవీ హక్కుల చట్టం ఉన్నప్పటికీ,ఫారెస్ట్ అధికారుల ఆగడాలకు అడ్డులేదని,హక్కు పత్రాలు ఉన్నప్పటికీ



ఆదివాసులపై దాడులు చేస్తున్నారని,ఫారెస్ట్ అధికారులు పద్ధతి మార్చుకోవాలని, ఆదివాసీలపై దౌర్జన్యాలు ఆపేయాలని,గూడూరు మండలంలో జరుగుతున్న ఫారె స్ట్ అధికారుల దౌర్జన్యాల్ని తగ్గించకపోతే తుడుం దెబ్బ ఆధ్వర్యంలో ప్రతి దాడులు నిరసన రాస్తారోకోలు కార్యక్రమాలు తప్పవని గుర్తు చేశారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రత్యేక ఉద్యోగాల చట్టం తీసుకురావాలని,ఏజెన్సీ ఉద్యోగాల చట్టంపై తక్షణమే ప్రత్యేక అసెంబ్లీ నిర్వహించి,మంత్రిమండలితో సమావేశమై గవర్నర్ ఆమోదిత పొందించి,కేంద్ర ప్రభుత్వానికి పంపించి,కేంద్రంపై తెలంగాణ ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యోగాల చట్ట ం అయ్యేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడిచేయాలని అయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పడగ నాగేశ్వరరావు దొర,ఐలబోయిన సమ్మక్క,బొల్లి సారయ్య,కొట్టే ముఖర్జీ,చాపల నాగయ్య,పొడుగు సుమంత్, మూర్తి,బద్రి,ఈసం రమేష్,వెంకన్న,నాగేష్,ఎ,ద్రయ్య, మంగయ్య,పాపారావు, పాల్గొన్నారు.

## అమరవీరుల స్ఫూర్తితో పోరాడాలి

**ఏటూరునాగారం,ఆగష్టు 09(జనంసాక్షి)**: ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఏటూరునాగా రం వై జంక్షన్ నుండి ఐటీడీఏ వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు దామోదర్, చిరంజీవి మాట్లాడుతూ, ప్రపంచ వ్యాప్తంగా గిరిజన తెగల ఉనికి ప్రమాదంలో పడుతోందని, వారికి ఉన్న హక్కులు క్రమంగా కోల్పోతూ కోట్లాదిమంది నిరాశ్రయులుగా మారుతున్న తరుణంలో గిరిజన హక్కులను కాపాడుకునేందుకు ప్రభుత్వాలు, గిరిజన హక్కుల సంఘాలు పూనుకోవాలని 1994 లో ఐక్యరాజ్యసమితి తీర్మానించింది. ఆగష్టు 9న ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అన్ని రకాల గిరిజన తెగలు ప్రపంచ హక్కుల దినంగా జరుపుకోవాలని పిలుపునిచ్చిన, తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం ఈ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తున్న కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం లేదని తెలిపారు. రాజ్యాంగం లోని గిరిజన హక్కులను కాపాడుకుందాం, అడవులు, భూముల నుండి గిరిజనులను గెంటివే యడాన్ని ఆపాలి, గిరిజనులకు ఇచ్చిన హామీల అమలుకై పోరాడుదాం అనే నినాదాలతో ప్రపంచ ఆదివాసీ గిరిజన హక్కుల దినోత్సవాన్ని జరుపుతున్నట్లు తెలిపారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాజ్యాంగంలో గిరిజనులకు కల్పించిన హక్కులు, చట్టాలను గతంలో ఎన్నడులేని విధంగా కాలరాసే ప్రయత్నం చేస్తూ జీవో నెంబర్ మూడును తొలగించారని ఆరోపిం చారు. అడవులు, అటవీ సంపదను కార్పొరేట్లకు కట్టపెట్టేందుకు గిరిజన హక్కులను కాలరాస్తూ నూతన అటవీ సంరక్షణ చట్టం 2023ను ఆమోదిం చిందన్నారు. దీనివలన దేశంలో కోట్లాదిమంది గిరిజనులు అడవుల నుండి గెంటి వేయబడి నిరాశ్రయులుగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం




చేశారు. ఇతర మతాల ప్రభావం వలనా తరతరాలుగా గిరిజనుల హక్కులు కాపాడుకుంటూ వస్తున్న సంస్కృతి, భాష, ప్రకృతి ఆరాధనా వంటి ఆచారాలు కనుమరుగవుతున్నాయని అన్నారు. గిరిజన తెగల ఉనికిని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం 2027లో చేపట్టబోయే జనాభా లెక్కల మతం కాలంలో షెడ్యూల్ ట్రైబ్ విశ్వాసాలు లేక ప్రకృతి ఆరాధికులు అనే ప్రత్యేక కాలాన్ని పొందుపరచాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా గిరిజనులకు ఇచ్చిన 16 రకాల వాగ్దానాలను తక్షణం అమలు చేసేందుకు తక్షణం కార్యాచరణ ప్రకటించాలన్నారు. ఇచ్చిన వాగ్దానాల్లో ఒక్కటి కూడా అమలు చేయకుండా కాలయాపన చేస్తూ గిరిజనులను మోసం చేస్తుందని విమర్శించారు. సామాజిక న్యాయాన్ని అమలు చేస్తున్నామని గొప్పలు చెపుతున్న ప్రభుత్వం ఇప్పటివరకు గిరిజన శాఖకు గిరిజన మంత్రిని నియమించలేదని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలపై రాబోయే కాలంలో పోరాడేందుకు గిరిజనులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పూనెం నగేష్, కుర్సం చిరంజీవి, కుర్సం శాంతకుమారి, తోలెం కృష్ణయ్య, సౌలం వీరబాబు, అలెం అశోక్, కోరం చిరంజీవి, కుర్సం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం

**మహదేవపూర్: ఆగస్టు 9 (జనంసాక్షి) : ఆదివాసి** కుల సంఘం నాయకుల ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఘనంగా నిర్వహి ంచుకున్నారు. మండల కేంద్రంలోని కొమరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆదివాసీ నాయకులు మాట్లాడు తూ కొమరం భీం తన ప్రాణాన్ని కూడా లెక్కచేయకుండా గిరిజనుల కోసం పోరాడి



గిరిజనుల హక్కులను కాళరాసిన కొమరం భీం అని మన గిరిజనేతరులంతా అటవీ గ్రామాలలో జీవన ము గడుపుతుంటారని. కొమురం భీం గిరిజనుల కోసం చేసినటువంటి ఆశయాలు సాధన లను మరువలేమని వారున్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి జిల్లా నాయకులు గురిసింగ బాపు. కుడిమేత సమ్మయ్య. బెల్లంకొండ కిష్టయ్య. ఐటీడీఏ ఏటీడీవో క్షేత్రయ్య. జిల్లాగ్రం థాలయ చైర్మన్ కోట రాజబాపు. సింగిల్ విండో చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి. గిరిజనేతరులు కాలినేని రాములు .మడే కుమార్. రంగపాణి. దున్నే సమ్మయ్య. లక్ష్మీనారాయణ. సత్యనారా యణ. కురిసింగ పూర్ణిమ. వార్డెన్ సరిత. ఆదివాసీ నాయకులు. పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## 108ను తనిఖీ చేసిన జిల్లా మేనేజర్ మెరుగు నరేష్ యాదవ్

**గణపురం, ఆగస్టు09 (జనంసాక్షి):** మం డల కేంద్రంలోని అత్యవ సర 108 అం బులెన్స్ ను శనివారం జిల్లా మేనేజర్ మెరుగు నరేష్ యాదవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అందులో ఉన్నటువంటి



మెడిసిన్స్ మెడికల్ ఎక్విప్మెంట్స్ వెరిఫై చేసి వర్కింగ్ కండిషన్ చెక్ చేయడం జరిగింది. రికార్డ్స్ వెరిఫై చేయడం జరిగింది. లాస్ట్ మూడు నెలల పర్ఫామెన్స్ గురించి సిబ్బ ందితో డిస్కస్ చేయడం జరిగింది. ఎప్పటికప్పుడు మెడిసిన్స్ అప్డేట్ చేసుకుంటూ అందుబా టులో ఉంచుకొని కాల్ రాగానే తొందరగా బయలుదేరాలని మండల ప్రజలకు అందుబాటులో ఉండాలని, సిబ్బందికి పలుసూ చనలు చేయడం చేశారు. అదేవి ధంగా ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకో వలసినటు వంటి జాగ్రత్తగా గురించి కూడా వివరించారు. ఈ తనిఖీ కార్యక్ర మంలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ బాలరాజు పైలెట్ రషీద్ పాషా పాల్గొన్నారు.

### స్టేషన్ ఘన్పూర్‌లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 09 (జనంసాక్షి) :** డివిజన్ కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వ హించుకున్నారు. అన్న చెల్లెలు అక్క తమ్ము ళ్లు అనుబంధాన్ని చాటేదే రాఖీ పండుగకు ప్రత్యే కమై నది. జీవితంలో అత్యంత ప్రత్యేకమైన సం బంధాలలో సోదరుడు,సోదరి మధ్య రక్షాబంధం ఒకటి. తండ్రిలా బాధ్య తలు వారి భుజాలపైన వేసుకొని మోసేది అన్న తమ్ము ళ్లు,తల్లిలా ప్రేమ ఆప్యాయ తలు చూపిం చేది అక్కా చెల్లెలు. అన్నా తమ్ముల కు అక్కా చెల్లెళ్ళు రాఖీలు కట్టి ఐక్యత ను చాటి చెప్పి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు



**పెద్దవంగర ఆగష్టు 09(జనంసాక్షి):** మండలంలో చిట్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు గుంటుక మురళి 36 గుండెపో టుతో మృతి చెందాడు అది తెలుసుకున్న స్థానిక గ్రామ కాంగ్రెస్ కార్య కర్తలు వారిని ఆదుకోవడానికి గ్రామ పార్టీ అధ్యక్షుడు పాక శ్రీనివాస్ కార్యకర్తలు అంతా కలిసి 9000 తొమ్మిది వేల రూపాయలు వారి కుటు ంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. మండల యూత్ ఉపాధ్య క్షుడు ఆవుల మహేష్ గ్రామ యూత్ అధ్యక్షుడు మొగలగాని రజనీకాంత్ గ్రామం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మొగుల గాని సొమ్ములు మాజీ వార్డు మెంబర్లు ఒకటో వార్డు మెంబర్ ఆకుతోట వెంకన్న ఆరో వార్డు మెంబర్ గజ్జి వెంకన్న ఏడో వార్డ్ మెంబర్ నారబోయిన రమేష్ ఏడో వార్డు మెంబర్ మందపురి హరీష్ ఆవుల వెంకన్న అన్నపురం సోమయ్య యూత్ నాయకులు కందుల దేవేందర్ గ్రామ సోషల్ మీడియా ఇం చార్జీ రాము తదితరులు ఉన్నారు.

### టిడబ్ల్యూజేఏ జిల్లా ప్రధాన కార్యదర్శిగా యాదగిరి నాయక్



**తొర్రూరు, ఆగస్టు 9 (జనంసాక్షి) :** ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసి యేషన్(టిడబ్ల్యూజేఏ) మహబూబా బాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా లకా వత్ యాదగిరి నాయక్ ఎన్నికయ్యారు. తాజాగా జిల్లా కేంద్రంలోని ఐఎ ంఏ హాల్‌లో జరిగిన జిల్లా ద్వితీయ మహాసభలో ఆ సంఘం రాష్ట్ర అధ్య క్షుడు భానోత్ వెంకన్న, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భగవాన్ నాయక్, రాష్ట్ర కోశాధి కారి భీముడు నాయక్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు .ఈ సందర్భంగా యాదగిరి నాయక్ మాట్లాడుతూ విద్యార్థి దశలో ఎస్ఎ ఫ్ఐ జిల్లా నాయకునిగా, గిరిజన సంఘం రాష్ట్ర నాయకు నిగా పనిచేసి నట్టు తెలిపారు. గత17 సంవత్సరాల నుండి జర్నలిస్టుగా పనిచేస్తు న్నానని తెలిపారు. ట్రైబల్ జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తా నని, హక్కుల సాధన కోసం ఉద్యమిస్తామన్నారు.జిల్లా ప్రధాన కార్య దర్శిగా ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

### ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినత్సోవం



**పాలకుర్తి, ఆగస్టు 09 (జనంసాక్షి):** యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మండల కేంద్రంలోని కాంగ్రె స్ పార్టీ కార్యాలయంలో ఆ సంఘం జెండాను నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్ నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో యువజన కాంగ్రెస్ ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు అనేక మంది నాయకులు ముఖ్యమంత్రులుగా ఎదిగారని అన్నారు. కరోనా సమయంలో దేశంలో పేదలకు ఎంతో కొంత సేవచేసి ందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బ్లాక్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మాదాసు హరీష్, పులిగిల్ల వెంకన్న, హరికృష్ణ, యాకేష్ నాయక్, గాదెపాక భాస్కర్, కమ్మగాని శ్రావన్, తదితరులు ఉన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు




**తొర్రూరు, ఆగస్టు 9 (జనం సాక్షి) :** లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు క్లబ్ అధ్యక్షులు లయన్ డాక్టర్ సూర్నం రామ నర్సయ్య ఆధ్వర్యంలో శనివారం డివిజన్ కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో రక్షబంధన్ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీలకు చేతికి పెట్టుకునే కోన్స్, టవల్ లను అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు రామ నర్సయ్య, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ శైలజ, జెడ్ చిదిరాల నవీన్, క్లబ్ సెక్రటరీ మూడుపు రవీందర్ రెడ్డి, క్లబ్ ట్రెజరర్ వజనపల్లి శ్రీనివాస్,ఉపాధ్యాయురాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

**శాయంపేట, ఆగస్టు 9 ( జనం సాక్షి):** శాయంపేట మండలంలోని మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే బాలుర పాఠశాలలో రాఖీ పండుగ సంబరాలు ఘనంగా జరుపుకున్నారని పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు. వివిధ గ్రామాల నుండి తల్లితండ్రులు తమ పిల్లలను తీసుకొని పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయుల సమక్షంలో రాఖీలు కట్టించారని తెలిపారు. తల్లితండ్రులతో పిల్లలతో పాఠశాల లో ఒక పండుగ వాతావరణం నెలకొంది అని అన్నారు.

**కడెం: ఆగస్టు 9 (జనం సాక్షి) :** కడెం మండలంలో శనివారం రోజున అక్క చెల్లెలు, అన్న తమ్ముళ్ల మధ్య రాఖీ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. రాఖీ పండుగ మండలంలో మాసాయిపేట్ గ్రామంలో ఘనంగా జరిగాయి. ఇద్దరు చిన్నారులు తమ అన్నయ్యకి హారతి ఇచ్చి రాఖీ కట్టి మిఠాయిలు



పంచుకున్నారు. సోదరుడు చిన్నారులకు బహుమతులు ఇవ్వడంతో చిన్నారులు అన్నయ్యను ఆశీర్వదిస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ పండగ కుటుంబ సభ్యులందరూ కలిసి సంతోషంగా జరుపుకున్నారు.

# ఆదివాసీల అభివృద్ధికి నిరంతరం కృషి



సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థను ఏర్పాటు చేసిందని దీని ద్వారా గిరిజనులకు అందవలసిన పథకాలను అర్హులైన వారికి అందించడం జరుగుతుందని వివరించారు. రానున్న రోజులలో ఆదివాసి గిరిజనుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు చేసిన ఆదివాసీ నృత్యం అందరికీ ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమంలో ఏపీఓ వసంతరావు, డిడి పోచం, ఎస్ఓ రాజ్ కుమార్, పీసా కోఆర్డినేటర్ ప్రభాకర్,ఆదివాసీ నాయకులు, సంబంధిత అధికారులు, మహిళలు, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# స్వాధ్యాయ పరివారంలో రక్షాబంధన్

**సారంగాపూర్,ఆగస్టు9(జనం సాక్షి)** పరమాపూజ్య పాండురంగ దాదాజీ ప్రేరణతో ప్రారంభించిన స్వాధ్యాయా కార్యం దాదాజీ కుమార్తె దీదీ అనుసారం "రక్షాబంధన్" కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో జరుపుకోవాలని తెలపడంతో సారంగాపూర్ మండలంలో 5 పట్టిలేవల్ గ్రామాలు కౌట్ల బి,శాంతి నగర్, చించోలీ ఏం,జేవులి,నారాయణపల్లె, కలిసి రక్షాబంధన్ ఉత్సవం ఘనంగా జరిపారు.

# వీరు నాయక్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం

**పార్థివ దేహానికి ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మురళీ నాయక్,సతీమణి ఉమా మురళీ నాయక్.**



**గూడూరు,ఆగస్టు09(జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం పొనుగోడు రాములు తండా గ్రామ పంచాయతీ పరిధికి చెందిన కాంగ్రెస్ పార్టీ మహిళ జిల్లా అధ్యక్షురాలు సునావత్ రాధ భర్త వీరునాయక్ శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాగా విషయం తెలుసుకున్న మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్,వారి సతీమణి ఉమా మురళీ నాయక్ శనివారం వారి ఇంటికి వెళ్లి,పార్థివా దేహానికి పూలమాలలు వేసి,కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతిని,తెలిపి,వారి ఆత్మకు శాంతి కలగాలని వేడుకుంటూ,వీరునాయక్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఆకుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసాను కల్పించారు.ఎమ్మెల్యే వెంట చిట్టె వెంకటేశ్వర్లు, ఎడ్ల నరేష్ రెడ్డి,వాంకుడోత్ కొమ్మాలు, బోలికొండ మధు, నాయకులు, కార్యకర్తలు, ఉన్నారు.

**నివాళులు అర్పించిన మాజీ ఎంపీ మాలోత్ కవిత**

మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం రాములు తండాకు చెందిన సునావత్ రాధ భర్త సునావత్ వీరు నాయక్ అనారోగ్యంతో హైదరాబాద్ లో చికిత్స పొందుతూ మృతి చెందాగా శనివారం వారి ఇంటికి వెళ్లి పార్థివా దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి,నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చిన బారాస జిల్లా అధ్యక్షురాలు,మాజీ ఎంపీ మాలోత్ కవిత. అనంతరం పేరాల వెంకన్న అనారోగ్యంతో మృతి చెందాగా పార్థివా దేహాన్ని సందర్శించి, నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి, సంతాపం ప్రకటించిన మాజీ ఎంపీ మాలోత్ కవిత. ఆమెతో మండల నాయకులు సంపత్ రావు,దేవేంద్ర చారి,స్టాలిన్, ఉన్నారు.



# నేడు ములుగు జిల్లాలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పర్యటన

వాకిటి శ్రీహరి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సమ్మక్క సాగర్ బ్యారేజ్, దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ కి సంబంధించిన పంపింగ్ స్టేషన్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నారనీ, అనంతరం ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితిపై ఇంజనీర్లతో మంత్రులు సమీక్షను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.

# కండ్యాతండా గ్రామపంచాయతీలో తీజ్ ఉత్సవాలు



**పెద్దవంగర ఆగష్టు 09 (జనం సాక్షి ):** మండలంలోని కండ్యా తండా గ్రామపంచాయతీలో శనివారం తీజ్ ఉత్సవాలు గిరిజనులు అంతా కలిసి అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. గిరిజనులకు ఎంతో ప్రాముఖ్యతమైన పండుగలలో తీజ్ ఒకటి. ప్రతి సంవత్సరం గిరిజనులంతా చిన్న పెద్ద ఆడ మగ అని తేడా లేకుండా అందరూ కలిసి తీర్చవలెను ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారు. ఈ ఉత్సవాలు శ్రావణమాసంలో తొమ్మిది రోజులపాటు జరుపుకుంటారు ఈ సందర్భంగా తండావాసులు చిరంజీవి మాట్లాడుతూ తీజ్ పండుగ మా గిరిజనులకు ఎంతో ప్రాముఖ్యమైనది ఇష్టమైన పండుగలలో ఇది ఒకటనీ ఆయన మాట్లాడాడు. మా తండాలో గిరిజన పూర్వికుల నుండి ఈ ఆనవాయితీ గా వస్తుందని చిరంజీవి తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో గిరిజన పెద్దలు మహిళలు యువకులు, పిల్లలు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు

**మండలవ్యాప్తంగా ఘనంగా నిర్వహించిన ఆదివాసీలు**

**మంగపేట ఆగస్ట్ 09(జనంసాక్షి) :** ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఆదివాసీలు ఘనంగా నిర్వహించి జెండాలను ఎగరవేశారు. శనివారం మండల కేంద్రంలో ఆదివాసి ఉద్యోగుల సంఘం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం కొమరం భీం విగ్రహం వద్దకు చేరుకొని కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జై ఆదివాసీ అని నినాదాలు చేసి ఆదివాసి



హక్కుల కోసం పోరాటం చేసిన కొమరం భీమ్, బీర్సా ముండా లాంటి గొప్పవారి మహనీయుల కీర్తిని వక్తలు పొగిడారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎస్సై టివిఆర్ సూరి హాజరై కొమురం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం జెండా ఆవిష్కరించి మిఠాయిలు పంచి ప్రపంచ ఆదివాసి దినోత్సవ శుభాకాంక్షలను ఆదివాసిలు పరస్పరం తెలియజేసుకున్నారు. కార్యక్రమంలో ఆదివాసి ఉద్యోగుల సంఘం ముఖ్య నేతలు గొప్ప సమ్మారావు, గొప్ప వీరయ్య, కొండా చెంచయ్య, పొదెం మేనక, పొదెం మల్లికార్జున్, ఆదివాసి ప్రజాసంఘాల నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.